


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
సెప్టెంబరు 28, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు

### ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు... 15 బృందాలతో ఏకకాలంలో తనిఖీలు



- కుమారుడు హర్షరెడ్డికి చెందిన 'రాఘవ గ్రూప్' ఆఫీసుల్లోనూ తనిఖీలు
- రాష్ట్ర పోలీసులకు సమాచారమివ్వని ఈడీ
- హర్షరెడ్డి లగ్జరీ వాచీలపై కస్టమ్స్ కేసు
- రూ.7 కోట్ల విలువైన 7 వాచీలు!
- మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు
- పలు పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం
- సోదాలు జరుగుతున్నా యథావిధిగా విధులకు మంత్రి పొంగులేటి హాజరు

హైదరాబాద్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లు, వ్యాపార సంస్థలకు చెందిన కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బృందాలు సోదా లు జరిపాయి. ఢిల్లీ నుంచి వచ్చిన ఈడీ అధికారుల ప్రత్యేక బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నట్లు తెలిసింది. శుక్రవారం ఉదయం 5:30 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి ఇంటితో పాటు కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లు, పొంగులేటి కుమారుడు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయాల్లోనూ సోదాలు కొనసాగాయి.

2లో



## పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్

### మైన్స్ ఎక్స్‌పో-2024 సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: ఐటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, వస్తు సేవల ఉత్పత్తి రంగాల్లో పురోగమిస్తున్న తెలంగాణ..అమెరికన్ కంపెనీల భాగస్వామ్యాన్ని సహకారాన్ని కోరుతోందని, గ్లోబల్ సిటీ అయిన హైదరాబాద్‌కు పెట్టుబడులతో తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్‌వేగాస్‌లో జరుగుతున్న మైన్స్ ఎక్స్‌పో- 2024 సదస్సులో గురువారం ఆయన ప్రముఖ అమెరికన్ కంపెనీలతో సమావేశమయ్యారు. భారత ఆర్థిక పురోగతిలో అమెరికన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయని, దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్‌ను తమ స్వస్థలంగా భావిస్తూ.. వ్యా పారాలు నిర్వహిస్తున్నాయని, తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రంగా, ఇన్నోవేషన్ హబ్‌గా రూపుదిద్దుకున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ

(మిగతా 2వ పేజీలో)

## ముడా స్కామ్‌లో ఏ1గా సిద్ధరామయ్య

2లో

### ఏ2గా ఆయన భార్య పార్వతి ..లోకాయుక్త పోలీసుల ఎఫ్ఐఆర్

### సీబీఐ విచారణ కోసం హైకోర్టుకు ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ




బెంగళూరు, సెప్టెంబర్ 27: ముడా స్కామ్‌లో కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై కేసు నమోదైంది. ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు లోకాయుక్త పోలీసులు శుక్రవారం మైసూరులో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో సిద్ధరామయ్యను ఏ1గా, ఆయన భార్య బీఎం పార్వతిని ఏ2గా, బావమరిది మల్లికార్జున స్వామిని ఏ3గా, దేవరాజును ఏ4గా పేర్కొన్నది. దేవరాజు వద్ద నుంచే మల్లికార్జున స్వామి భూమిని కొని పార్వతికి బహుమతిగా ఇచ్చాడని చెప్తున్నారు.

2లో

## నా ఆటోను కాల్చేశారు గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు

శంభాజీనగర్:కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత రాజకీయాలన్నీ పవర్ పాలిటిక్సేనని తేల్చేశారు.రాజకీయాలు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.






## లడ్డూ వివాదాన్ని 'సుప్రీం' సుమోటోగా విచారణకు స్వీకరించాలి

- లడ్డూ వివాదాన్ని 'సుప్రీం' సుమోటోగా విచారణకు స్వీకరించాలి
- సీజేఐకి షర్మిల లేఖ అధికార, ప్రతిపక్ష పార్టీల శైలి మత
- ఘర్షణలకు ఆజ్యం పోసేలా ఉందని మండిపాటు



## నీట్ కౌన్సెలింగ్‌కు అర్హులందరినీ అనుమతించాలి

### స్థానికత అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 : స్థానికత వ్యవహారంలో అర్హులందరినీ నీట్ కౌన్సెలింగ్‌కు అనుతించాలని.. కేవలం హైకోర్టును ఆశ్రయించినవారినే కౌన్సెలింగ్‌కు అనుమతించడం సరికాదని.. పిటిషనర్ల తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై గత తీర్పును సవరించి అర్హులైన విద్యార్థులందరికీ న్యాయం చేయాలని కోరారు. వైద్య విద్య ప్రవేశాల్లో స్థానికతకు సంబంధించి తెలంగాణ సర్కారు జీవో నంబర్ 33 తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. నీట్‌కు ముందు నాలుగు సంవత్సరాలు స్థానికంగా చదవాలని ఆ జీవోలోని నిబంధన 3 (ఏ)లో స్పష్టం చేసింది. దీనిని సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కల్లూరి నాగ నరసింహ అభిరామ్, మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనల అనంతరం.. హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే నేతృత్వంలోని జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం సెప్టెంబర్ 5న తీర్పు చెప్పింది. ఒక విద్యార్థి తెలంగాణలో నివాసం లేదా శాశ్వత నివాసి అని నిర్ధారించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలేవీ రూపొందించలేదని తీర్పులో అభిప్రాయపడిన ధర్మాసనం.. తొలుత మార్గదర్శకాలు, నిబంధనలను రూపొందించాలని స్పష్టం చేసింది.



## పేదల కన్నీళ్లతో ఆడుకుంటే పతనం తప్పదు

- పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలి
- హైడ్రా పేరుతో సామాన్యులకు ఇక్కట్లు
- బాధితులకు అండగా నిలిచిన ఎంపి ఈటెల

హైదరాబాద్,సెప్టెంబర్27 : హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ డ్రామాలు ఆడుతోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు చేశారు. పేదలను రోడ్డున పడేసే చర్యలు

మిగతా 2 లో

## మాది నిర్మాణం.. మీది విధ్వంసం

### డబుల్ ఇళ్ల నిర్మాణమే ఇందుకు సాక్ష్యం

### ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకుపోతోంది. ఇప్పటికే కొన్ని వందల నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అనేక మందికి నోటీసులు కూడా ఇచ్చారు. తాజాగా మూసి పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కన్నేసింది. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది.

హైదరాబాద్,సెప్టెంబర్27 : ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. అయితే హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్

మిగతా 2 లో






## ఔటర్‌ను రూ.7,380 కోట్లకు అమ్ముకున్నారు

- పదేళ్లపాటు వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయి
- మూసీ నిర్వాసితులకు అన్యాయం మాట అబద్ధం
- పాతబస్తీ మెట్రోను అడ్డుకునే కుట్రలు
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

### హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా

హైదరాబాద్,సెప్టెంబర్ 27 : కాంగ్రెస్ పార్టీ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,380 కోట్లకు అమ్ముకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. భారాస హయాంలో

మిగతా 5 లో

### పొంగులేటి నివాసంలో ఇడి సోదాలకు

## బీజేపీకి సంబంధం లేదు




.. వివరాలు 2లో

- జగన్‌ను ఏ బీజేపీ నేతా అడ్డుకోలేదు
- డిక్లరేషన్‌కు భయపడే తిరుమలకు వెళ్లలేదు
- డిక్లరేషన్ సంగతి తెలిసీ రాజకీయం చేయడం తగదు
- మీడియా సమావేశంలో మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు

# సంపూర్ణ ఆరోగ్యానికి "భారతీయం" నాచురల్ ప్రొడక్ట్స్ సరైన ఎంపిక .!

**నేచర్ నివాస్ డైరెక్టర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్**





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 27 : హయత్ నగర్ లోని 'భారతీయం' – సనాతన గృహం లో లభ్యమౌతున్న సహజ వస్తువులు సంపూర్ణ ఆరోగ్యానికి సరైన ఎంపిక అని అన్నారు. పాతకాలపు నాటి ఆహారపు అలవాట్లను పరిచయం చేస్తూ, నిత్య అవసర వస్తువులు అమ్మకానికి ఉంచడం, వాటిపట్ల అవగాహన కల్పించడం, ఆరోగ్యవంతమైన జీవన శైలి వైపు దారి చూపే ఈ ప్రక్రియ ఎంతో హర్షణీయం అని అన్నారు కల్లెట్ల నర్సింగ్ సాగర్ . ప్రస్తుత సమాజంలో నిత్యవసర వస్తువులలో రసాయన పదార్థాలను కల్తీ చేస్తున్న ఉదంతం మనందరికీ తెలిసిందే .. తెలిసీ పదే పదే జనాలు మోసపోతున్న ఈ రోజుల్లో ఒక మహా నగరంలో నూనెలు పప్పులు, ఉప్పు ( సందవ లవణం ) కారం , పసుపు మొదలైనవి నేరుగా ప్రకృతి సేద్యం చేస్తున్న రైతుల నుండి, సౌందర్య సాధనాలైన తల నూనెలు, సబ్బులు, షాంపూలు … అంతే కాదు పూజా సామాగ్రికూడా శుద్ధమైనవి అంటే ఆశ్చర్యమే కదా ..! కుటుంబ సమేతంగా సందర్శించ వలసిన ఒక నిలయంగా చెప్పవొచ్చు అన్నారు ‰% వాటియొక్క శుచి శుద్ధత రుచి కొన్ని ఏండ్లుగా నా కుటుంబం అందుకుంటున్నారు.. అంతకంటే ఇంకేం నిదర్శనం నేన్ చూపగలను అంటూ భావోద్వేగంగా ముచ్చటించారు కల్లెట్ల నర్సింగ్ సాగర్, అదే సందర్భంలో భారతీయ నాచురల్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసిన వారిలో బోడపాడు శ్రీను సాగర్, నవీన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సాకులు వెతుక్కుని జగనే తిరుమల వెళ్లకపోతే మేమేం చేస్తాం: చంద్రబాబు



వెళ్లారు. మరి వీళ్లకు ఏమిటి ఇబ్బంది' అని చంద్రబాబు విరుచుకుపడ్డారు.

**మతాన్ని గౌరవించినట్లే సంప్రదాయాలు గౌరవించండి..**

తాను బయటకు వెళ్తే హిందూ మతాన్ని గౌరవిస్తానని జగన్ చెప్పడం సంతోషమని, కాని అదే సమయంలో మతాన్ని గౌరవించినట్లే ఆలయ ఆచార వ్యవహారాలను కూడా ఆయన గౌరవించాలని చంద్రబాబు సూచించారు. 'తాను ఇంట్లో బైబిల్ చదువుతానని జగన్ అంగీకరించారు. తానే చెప్పారు. దానిని దాచుకోవడం ఎందుకు? బహిరంగంగానే చదువుకోండి. అదేమీ తప్పు కాదు. నేను హిందువును. పూజలు చేస్తాను. చర్చికి లేదా మసీదుకు వెళ్లినప్పుడు అక్కడ ఏ సంప్రదాయం, ఆచారం ఉంటే దానిని పాటిస్తాను. మీరూ అలాగే ఉండండి. ఒక అబద్ధాన్ని పదేపదే చెబుతారు. దానిని తమ పత్రికలో, టీవీలో, బ్లూ మీడియాలో పదేపదే ప్రచారం చేస్తారు. తిరుమలకు వచ్చే నెయ్యిలో కల్తీ జరగలేదని ఈవో చెప్పారని ఒక అబద్ధాన్ని ఇదే మాదిరిగా ప్రచారం చేస్తున్నారు. కల్తీ జరిగిందని ఈవో బహిరంగంగా చెప్పినా ఆ ప్రచారం మానలేదు. కల్తీ నెయ్యి అసలు వాడనే లేదని మరో ప్రచారం చేశారు. ఏఆర్ ఫుడ్స్ అనే కంపెనీ నుంచి 8 ట్యాంకర్ల నెయ్యి వచ్చింది. అందులో నాలుగు ట్యాంకర్లు వాడారు. అనుమానం వచ్చి మరో నాలుగు ట్యాంకర్ల నెయ్యి వాడకుండా నిలిపివేసి వాటి నుంచి శాంపిల్స్ తీసి గుజరాత్‌లో ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపారు. కల్తీ జరిగిందని అందులో వచ్చింది. మేం దానిని బయటపెట్టకపోతే.. అది మరో రకంగా బయటకు వస్తే మేం తప్పు చేసినట్లు కాదా! దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా? తెలిసో తెలియక జరిగిన తప్పుల నుంచి కాపాడాలని ఆగస్టులో తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల మళ్లీ సంప్రోక్షణ చేశారు. ఇవన్నీ ఈవో చేయించారు. కల్తీ జరగకపోతే ఇవన్నీ ఎందుకు చేయిస్తారు? తప్పు నేను చేశానని ఎదురుదాడి చేస్తున్నారు. నెయ్యి కొనుగోలుకు ఉన్న టెండర్ నిబంధనలు ఎవరు మార్చారు? రేటు తక్కువకు వస్తోందని ఎడాపెడా కొనుగోలు చేసింది ఎవరు? అన్నప్రసాద ం నాణ్యత బాగోలేదని భక్తులు ఎంతోకాలంగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోకుండా ఉన్నది ఎవరు? ఒక్క తిరుమలలోనే కాదు… అన్ని ఆలయాల్లో ఇలాగే చేశారు. అన్నీ ప్రక్షాళన చేస్తున్నాం. ఇప్పుడు ఇన్ని నీతి కబుర్లు చెబుతున్నారు.. రామతీర్థంలో రాముడి తల నరికింది ఎవరో తేల్చారా? అంతర్వేది ఆలయ రథం తగలబెట్టిన వాళ్లు, కనకదుర్గ ఆలయంలో వెండి సింహాలు ఎత్తుకెళ్లిన వాళ్లపై చర్యలు తీసుకున్నారా? ఇటీవల అనంతపురం జిల్లాలో ర?థాన్ని తగులబెడితే మేం వెంటనే నిందితులను పట్టుకున్నాం. వైసీపీకి చెందిన ఈశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి ఆ పని చేశాడు. మేం ఇవన్నీ మాట్లాడకుండా మౌనంగా ఉండాలా' అని ఆయన ప్రశ్నించారు.

**డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే వెళ్లలేదు**

శ్రీవారి ఆలయంలో అక్కడి నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే జగన్ వెళ్లలేదనిపిస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ఆయనకు విశ్వసనీయత లేదు. నోటికి ఏదొస్తే అది మాట్లాడుతుంటారు. దళితులను ఆలయం లోపలికి రానివ్వడం లేదని అంటున్నారు. దళితులను ఎవరు ఆపారు.. ఎక్కడ ఆపారు? ప్రసాదంలో కల్తీపై భక్తులు మనోవేదన చెందుతుంటే జగన్‌కు ఏ పట్టింపూ లేదు. కల్తీ నెయ్యి వాడలేదని ఒక మాటతో దులుపుకొని పోవాలని చూస్తున్నారు. వాడారన్నది స్పష్టం. అది కల్తీ అని పరీక్షలో తేలింది. గతంలో అసలు పరీక్షలే చేయలేదు. కల్తీ కనుక్కోవడానికి అవసరమైన ల్యాబ్ తిరుమలలో అసలు లేనే లేదు. ఇప్పుడు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ల్యాబ్ పెడుతున్నాం. మళ్లీ అపవిత్ర కార్యక్రమాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటాం. ఏ మతానికి చెందిన ఆలయం లేదా ప్రార్థనా మందిరంలో ఆ మతానికి చెందిన వారే పనిచేసేలా చట్టం కూడా తెస్తున్నాం. తిరుమలను మరింత పవిత్రంగా తీర్చిదిద్దడానికి త్వరలో కొందరు మేధావులు, పండితులతో సమావేశాన్ని నిర్వహించబోతున్నాం' అని వెల్లడించారు. పందికొవ్వు బంగారమంటూ వైసీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఇష్టానుసారం మాట్లాడితే జగన్ దానిని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. లౌకిక దేశంలో ఇటువంటి డిక్లరేషన్ నిబంధనలు ఉండకూడదన్న జగన్ వాదనను ఆయన తిప్పికొట్టారు. 'దేశంలో మత సామరస్యం కాపాడడానికి మనం లౌకిక విధానాలు పాటిస్తున్నాం. ఆ పేరుతో మనోభావాలు దెబ్బతీయడానికి కాదు. నేను హిందువునే అయినా ఏదైనా ఆలయంలో ఉన్న ఆచార సంప్రదాయాలను పాటించడం ఇష్టం లేకపోతే అక్కడకు పోను. ముఖ్యమంత్రి కూడా అలాగే ఉండాలి. ముఖ్యమంత్రి అందరి కంటే మొదట చట్టాలను గౌరవించాలి. రాజ్యాంగాన్ని, చట్టాలను పాటిస్తానని ఆ పదవిలో చేరే ముందు ప్రమాణం చేస్తారు. ఆ ప్రమాణాన్ని జగన్ ఉల్లంఘించారు. తన తప్పును టీటీడీ సభ్యులపై తోయడం సరికాదు. రాజ్యాంగాన్ని, ఆలయ సంప్రదాయాలను పాటించవద్దని బీజేపీ, ఇతర పార్టీలు ఆయనకు ఏమైనా పర్మిషన్స్ ఇచ్చాయా? జంబో బోర్డు వేయడం తప్పు. ఆలయాన్ని పైరవీలకు వాడుకోవడం తప్పు. సీనియర్ ఐఎఎసలను ఈవోగా వేయకుండా తనకు కావలసిన వారిని ఎక్కడి నుంచో తెచ్చిపెట్టుకోవడం మరో తప్పు. తప్పులు ఎవరు చేసినా శిక్షలు తప్పవు. మేం ప్రక్షాళన కోసమే శ్యామలరావును ఈవోగా వేశాం. విజిలెన్స్ విచారణ వేశాం. ఇప్పుడు సిట్ వేశాం. తప్పులు జరిగి ఉంటే హుందాగా అంగీకరించి విచారం వ్యక్తం చేస్తే అదొక పద్ధతి. ఎదురుదాడి చేయడం సరికాదు. డిక్లరేషన్ ఇవ్వాలన్నది చట్టం. ఆ చట్టం లేదని ఆయన అనడం లేదు. తనను గతంలో అడగలేదని వాదిస్తున్నారు. ఇప్పుడు అడుగుతున్నప్పుడు దానిని పాటించాలి. అందులో వివాదం ఎందుకు? మీరు క్రైస్తవ మతం పాటిస్తున్నామని బహిరంగంగా ఒప్పుకొన్నప్పుడు ఇక్కడ డిక్లరేషన్ పాటించండి. దానిని వివాదం చేయడం సరికాదు' అని అన్నారు. డిక్లరేషన్‌కు సంబంధించిన చట్టాన్ని తీసేయలేదని, అది కొనసాగుతూనే ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం?

**నా మతం మానవత్వం అని రాసుకోండి.. లడ్డూపై బాబువన్నీ అబద్ధాలే!**

**దానిని డైవర్ట్ చేయడానికే 'డిక్లరేషన్'.. తిరుమలలో కల్తీ నెయ్యి వాడలేదు: జగన్**



అమరావతి/తిరుపతి, సెప్టెంబరు 27 : 'మనం ఎలాంటి దేశంలో నివసిస్తున్నాం? ఆలయంలో ప్రవేశించే వ్యక్తి తన మతమేంటో చెప్పాలా? ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం' అని మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. లడ్డూ ప్రసాదంపై వివాదం నేపథ్యంలో ఆకస్మికంగా తిరుమల యాత్ర తలపెట్టిన ఆయన.. అంతే ఆకస్మికంగా రద్దుచేసుకున్నారు. ఆ తర్వాత తాడేపల్లి ప్యాలెసలో ఎంపిక చేసిన మీడియాతో మాట్లాడారు. శ్రీవారి దర్శనానికి వెళ్లాలంటే డిక్లరేషన్ ఇవ్వాలని తనను డిమాండ్ చేయడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. 'ఎలాంటి లౌకికవాదంలో, ఎలాంటి లౌకికదేశంలో మనం నివసిస్తున్నాం. ఇదెక్కడి హిందూత్వం.. ఇదేం హిందూయిజం' అని ప్రశ్నించారు. నాలుగ్గోడల మధ్య తాను బైబిల్ చదువుతానని స్పష్టం చేశారు. బయట హిందూ, ముస్లిం మతాలను గౌరవిస్తానని.. పార్శీ, సిక్కు మతాలనూ గౌరవిస్తానని చెప్పారు. తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకుంటానంటే తన మతమేమిటని అడుగుతారా అని మండిపడ్డారు. తన మతం మానవత్వమని.. డిక్లరేషన్‌లో రాసుకోవాలంటూ టీటీడీకి సూచించారు. దేవాలయానికి వెళ్తే మతమేమిటని అడుగుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడికి వెళ్తే మతమేంటో చెప్పాలనడమే హిందూత్వమా అని ప్రశ్నించారు. తాను ఎప్పటినుంచో వెంకన్న దర్శనానికి వెళ్తున్నానని.. ఏనాడూ కోరని డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకు అడుగుతున్నారని అడిగారు. హిందూత్వకు టార్చ్ బేరర్లమని చెప్పుకొనే బీజేపీ.. దేవాలయాలకు వెళ్తే..

మతాన్ని అడుగుతుంటే సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడకపోయినా.. వాడినట్లుగా అబద్ధాలు చెబుతుంటే చంద్రబాబును ఆ పార్టీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన తనలాంటివాడినే డిక్లరేషన్ అడుగుతుంటే.. సామాన్యులు, ఎస్సీ, ఎస్టీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో ఐదేళ్లపాటు వెంకన్నకు వస్త్రాలు సమర్పించానన్నారు. దేవాలయానికి వెళ్తే మత ప్రస్తావనతో అడ్డుకోవడం దేశంలో ఎక్కడా ఉండదని చెప్పారు. తన తిరుమల పర్యటనకు అనుమతి లేదంటూ వైసీపీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నేతలకు పోలీసులు నోటీసులివ్వడం ఏమిటని మండిపడ్డారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనని తేలిపోవడంతో.. దానిని డైవర్ట్ చేయడానికే డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారని చెప్పారు. జంతువుల కొవ్వుతో తిరుమల లడ్డూ తయారుచేశారంటూ ఆయన చెబుతున్నవి అబద్ధాలేనని తాను నిరూపిస్తానన్నారు. టీడీపీ హయాంతోపాటు తన హయాంలోనూ నెయ్యి కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకాలూ జరుగలేదని చెప్పారు. ప్రసాదం తయారీ కోసం కొనుగోలు చేసే నెయ్యి నాణ్యతను పరిశీలించేందుకు మూడంచెల పరీక్షలు ఉంటాయన్నారు.



## శ్రీ శివశక్తి దేవాలయంలో అక్టోబర్ 13న శ్రీ చక్ర పీఠం ఆవిష్కరణ

వార్త మిర్రర్, హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా రమణేశ్వరంలోని శ్రీ శివశక్తి షిరిడీసాయి అనుగ్రహ మహాపీఠంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకుని ప్రతిష్టించబోతున్న శ్రీచక్ర మహాఆలయమును అక్టోబర్ 13న ఆవిష్కరించాలని కోరుతూ పీఠం నిర్వాకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు శివ క్షేత్రం మహాత్మ్యమును, ప్రాశస్త్యాన్ని ముఖ్యమంత్రి కి వివరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 12 అంగుళాల 1008 పంచలోహ శ్రీచక్రాలు ప్రతిష్టించనున్నట్లు వారు సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శివశక్తి షిరిడీసాయి అనుగ్రహ మహాపీఠం కృషిని అభినందించారు. ఈ క్షేత్రం దేశంలోనే గొప్ప శైవక్షేత్రంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ పీఠంలోని గోశాలలో గోవుల సంరక్షణకు చేపడుతున్న చర్యలను మంత్రి సురేఖ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని గోవుల నుంచి సేకరించిన పాలతోనే 2000 శివలింగాలకు ప్రతినిత్యం అభిషేకాలు నిర్వహించడంతో పాటు ఉపాసనలు, నిత్యాన్నదాన కార్యక్రమాలు చేపడుతుండటం గొప్ప విషయమని మంత్రి సురేఖ ప్రశంసించారు.

## పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్

వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యం గల మానవ వనరులు, చక్కని మౌలిక సదుపా యాలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం అని అన్నారు. హైదరాబాద్ టెక్నాలజీ హబ్‌గానే కాకుండా ఫార్మాసిటీ రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఉంటుందన్నారు. కరోనా విపత్కర సమయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, బయోలాజికల్–ఈ, భారత్ బయోటెక్ వంటి కంపెనీల ఆవిష్కరణలతో 'వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్'గా నగరం ఖ్యాతి గడించిందని చెప్పారు. ఐటీ అభివృద్ధిలో, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఆవిష్కరణ జరుగుతోందని, ఇక్కడ ఏఐతో నిర్వహించే పరిశ్రమలు, ఏఐ అభివృద్ధి, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్టక్చర్, గ్రీన్ ఎనర్జీ ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తున్నామని, ఈ విభాగాల్లో ఆసక్తి, అనుభవం ఉన్న కంపెనీలకు తెలంగాణ స్వాగతం పలుకుతుందన్నారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఇంధన, పారిశ్రామిక విధానాలు రూపొందించామని, కొత్త ఆవిష్కరణలకు, ఆర్థికాభివృద్ధికి, పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధికి ఎక్కువ అవకాశాలుంటాయన్నారు. ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని వృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశాలున్నాయని తెలి పారు. సదస్సులో ఆస్ట్రేలియాకు చెందిన డోపల్ మేర్ కంపెనీ స్టాల్‌ను సందర్శించారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు, ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులు, వాటి పనితీరును పరిశీలించారు. సౌత్ ఆఫ్రికా, స్విజర్లాండ్ వంటి దేశాలలో తమ కంపెనీ బెల్టులతో జరుగుతున్న రవాణా ప్రక్రియను స్టాల్ నిర్వాహకులు వివరించారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్ పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం

తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్ధరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డెయిరీ, ఫలక్‌నుమా బావిని ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనుంది.

**హెచ్‌సీఎల్ మరో క్యాంపస్.. అదనంగా 5 వేల ఉద్యోగాలు**

హైదరాబాద్: ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నగరంలోని హైటెక్ సిటీలో త్వరలో కొత్త క్యాంపస్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కొత్త క్యాంపస్ ద్వారా మరో 5 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్ రోష్నీ నాడర్ మల్హోత్రా శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. కొత్త క్యాంపస్ ప్రారంపోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్.. విద్యార్థులకు మెరుగైన శిక్షణ, విద్యావనరుల విస్తరణ లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి పనిచేయాల్సిందిగా హెచ్‌సీఎల్‌ను కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉపాధి అవకాశాల కల్పనకు హెచ్‌సీఎల్ చేస్తున్న కృషిని సీఎం అభినందించారు. హెచ్‌సీఎల్‌కు తగినంత సహకారం అందిస్తామని చెప్పారు. నైపుణ్య శిక్షణ ద్వారా యువత సాధికారత కోసం చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములం అవుతామని రోష్నీ నాడర్ హామీ ఇచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీతోపాటు హెచ్‌సీఎల్ విద్యాకార్యక్రమాలను రాష్ట్రంలోని ఇతర వర్సిటీలకు విస్తరిస్తామన్నారు.

## మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు

ఈ ఏడాది మార్చి 28న చెన్నై కస్టమ్స్ అధికారులు హర్షరెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కస్టమ్స్, డీఆర్‌ఐ కేసుల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు దర్యాప్తులో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాల రక్షణలో సోదాలు కొనసాగాయి. పొంగులేటి కుమారుడు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు. రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సహా పొంగులేటి కుటుంబ సభ్యులకు చెందిన సంస్థల ఆర్థికలావాదేవీలపైన ఆరా తీసినట్లు సమాచారం.

**కేసు వివరాలివీ..:** హాంగ్‌కాంగ్‌లో నివాసముండే మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్ ఈ ఏడాది ఫిబ్రవరి 5న సింగపూర్ నుంచి చెన్నైకి వచ్చాడు. అతని వద్ద కస్టమ్స్ అధికారులు విదేశాలకు చెందిన రెండు లగ్జరీ వాచ్‌లు స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్‌ను కస్టమ్స్ అధికారులు విచారించగా, మధ్యవర్తి నవీన్‌కుమార్ పేరు వెల్లడించాడు. ఈ క్రమంలో నవీన్‌కుమార్ ద్వారా పొంగులేటి కుమారుడు హర్షరెడ్డి ముబీన్ నుంచి దాదాపు రూ.7 కోట్లు విలువ చేసే ఏడు లగ్జరీ వాచ్‌లను కొనుగోలు చేసినట్టు ఆరోపణలున్నాయి. దీనిపై సమాధానం ఇవ్వాలని కస్టమ్స్ అధికారులు గతంలో నోటీసులు జారీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో రూ.100 కోట్ల విలువైన లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. దీంతోమనీలాండరింగ్ కోణంలో తనిఖీలు కొనసాగుతున్నాయి.

**ఈడీ దాడులను ఖండించిన మంత్రి సీతక్క**

ఈడీ దాడులను మంత్రి సీతక్క ఖండించారు. 'ప్రతిపక్ష ప్రభుత్వాలున్న చోట బీజేపీ దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది. ఈడీ, సీబీఐలను పచ్చిగా దుర్వినియోగం చేస్తోంది. తమకు అనుకూలంగా రాజ్యాంగ విరుద్ధంగా దర్యాప్తు సంస్థలను వాడుకుంటోంది' అని సీతక్క ఒక ప్రకటనలో మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటిపై ఈడీ అధికారులకు సోదాలకు కారణం బీజేపీ కుట్రలేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తెలిపారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిని కొనసాగిస్తాం

### - సిఐటియు నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

నల్గొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పవర్లూమ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ )జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా పాలకేంద్రం ఎదురు గల ఆయన విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చట్టసభల్లో, వెలుపల న్యాయస్థానాల్లోనూ గొంతెత్తిన సామాజిక దర్శినికుడు అని కొనియాడారు. 1940లో ఆంధ్ర మహాసభలో చేరి క్రియాశీలక పాత్ర నిర్వహించారని అన్నారు. తన మరణాంతం వరకు తెలంగాణ సాధన కోసం బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన నేత అని కొనియాడారు ఆయన ఉద్యమస్ఫూర్తితో తెలంగాణలో పవర్లూమ్ కార్మికుల హక్కుల రక్షణ కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పద్మనగర్ ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం , పద్మ నగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య ,గంజి గిరి పసునూరి రాములు తదితరులు పాల్గొన్నారు.



## కూలి రేట్ల పెంపు కోసం జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయండి

### అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ కుమారికి సిఐటియు వినతి

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...పవర్లూమ్ కార్మికుల కూలి రేట్ల పెంపు కోసం యజమానులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు శుక్రవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణకుమారిని కలిసి యజమానులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయమని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2024 మార్చి 31 నాటికి ఒప్పంద గడువు ముగిసినప్పటికీ నూతన రేట్ల పెంపుదల కోసం యాజమాన్యాలకు అనేక మార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదని అన్నారు. ఆరు నెలలు అవుతున్న యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నారని లేబర్ అధికారులు జోక్యం చేసుకొని పవర్లూమ్ యాజమాన్యం ,కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి నూతన రేట్ల పెంపుదల కోసం చర్చించవలసిందిగా కోరారు. కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని, ప్రమాద బీమా, రక్షణ సౌకర్యాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పద్మా నగర్ ఏరియా అధ్యక్షుడు గంజి నాగరాజు, కార్యదర్శి సూరపెల్లి భద్రయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, ఐ డి ఏ ఆర్జలబావి ఏరియా అధ్యక్షులు పెండెం బుచ్చి రాములు, కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు ,కోశాధికారి నిమ్మనగోటి సైదులు తదితరులు పాల్గొన్నారు

## దేశ సేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ

### - బిజెపి నాయకులు బోడ వెంకటరమణ గౌడు



ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 27

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు బోడ వెంకటరమణ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ పోషించిన పాత్ర మరవలేనిదని 1969లో తొలి దిశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్వజించిన త్యాగశీలి కొండ లక్ష్మణ్ బాబూజీ అని అన్నారు స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దిశల్లో ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు



## మేడిపల్లి మండల విద్యాధికారిని సన్మానించిన భీమారం కాంప్లెక్స్ ఉపాధ్యాయులు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 27. జగిత్యాల జిల్లా భీమారం మండలం హై స్కూల్ లో జరిగిన రెండవ ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకి ముఖ్యఅతిథిగా హాజరైన మేడిపల్లి మండల విద్యాధికారి గంగుల నరేష%శీ% ను అలాగే భీమారం మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రెడ్డి, మరియు మేడిపల్లి మండలం నుండి కోరుట్ల మండలం కు ట్రాన్స్ఫర్ పై వెళ్లిన ఉపాధ్యాయుడు పూర్ణచందర్, ను భీమారం హై స్కూల్ ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి అశోక్‌భీమారం మరియు మేడిపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టవద్దు.

### కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు సరికాదు.

### మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్.



ఏటూరు నాగారం, సెప్టెంబర్ 27 వార్త మిర్రర్, ఎస్సీ వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టవద్దని మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ అన్నారు ఏటూర్ నాగారం మండల కేంద్రంలో శుక్రవారం మాలల ఐక్యవేదిక ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై అనుచిత వాక్యాలు మాట్లాడిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు.కొందరు ఎమ్మార్పీఎస్ నాయకులు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు.ఎవరి జాతి అస్తిత్వం కోసం వారు పనిచేయడం కోసం కలిసి వస్తుంటారు వారిని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకునే శక్తి ఎవరికీ లదు. మీ వర్గాల వైపున దామోదర రాజనర్సింహ కావచ్చు కొంతమంది ఎమ్మెల్యేలు గతంలో కానీ ఇప్పుడు గాని ఎన్నో ప్రయత్నాలు ప్రత్యక్షంగా చేసిన మేము ఏ రోజు కూడా వారిని ఒక్క మాట కూడా అనలేదు. కానీ పని కట్టుకొని ఈరోజు ఒక ఎమ్మెల్యే బయటికి వచ్చినందుకు కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే ని అడ్డుకోవడం కోసం కావాలని ఉద్దేశపూర్వకంగా ఇలాంటి అనుచిత వాక్యాలు చేస్తున్నారని అన్నారు ఆశాస్త్రీయమైన లెక్కలు వర్ధన్నపేట నియోజకవర్గంలో మాలల ఓట్లు 6000. ఉంటాయి మాదిగల ఓట్లు 60000 ఉంటాయని ఏదైతే మాట్లాడుతున్నారో అది హాస్యపదంగా ఉంది. నిజంగా కూడా 60 వేల ఓట్లు ఉంటే గతంలో గౌరవ మందా కృష్ణ మాదిగ నిలబడ్డప్పుడు కూడా డిపాజిట్ ఎందుకు రాలేదో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరుతున్నాం.ఈరోజు ఎవరి ఓట్లు ఎక్కువ తక్కువ అనేది కాదు ఎవరు నిజాయితీగా ఉన్నారు. సమస్యల కోసం ఎవరు స్పందిస్తున్నారు. ఎవరి వెంట ప్రజలు ఉన్నారు. ఎవరి వెంట దళితులు ఉన్నారు. ఎవరి వెంట మాలలు ఉన్నారు. ఎవరి వెంట మాదిగలు ఉన్నారు. అనే విషయం ఒకసారి గుర్తు తెచ్చుకోని మసులుకోవాలి. దయచేసి రెచ్చగొట్టే ప్రకటనలు ఎవరు కూడా చేయకండి. మాల మాదిగల మధ్య సున్నితమైన అంశం ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుండాల రఘు. కరంచంద్ గాంధీ. వేల్పుల సమ్మక్క. కొమ్మిరి రమేష్. కాళ్ళ రామకృష్ణ . హరికృష్ణ. మాదరి మధు మాదరి రాంబాబు. లక్ష్మీనారాయణ. రాంబాబు. తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ బీమా..కార్యకర్తలకు ధీమాలి

### కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

### కార్యకర్తల కుటుంబాలకు 2లక్షల బీమా చెక్కులు పంపిణీ చేసిన

### ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



మంగపేట, సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ శుక్రవారంరోజు మంగపేట మండలంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో చుంచుపల్లి గ్రామనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా బొడ శ్రీనివాస్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న బొడ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు లి2లక్షల బీమా చెక్కును,అదేవిధంగా కమలాపురం గ్రామనీకీ చెందిన బందెల సాంబయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవలే మృతి చెందగా ఆ కుటుంబనీ కూడా బీఆర్ఎస్ పార్టీ బీమా2లక్షల రూపాయిల చెక్కును ఈరోజు అందజేసిన ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతిలి వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తున్నది. పార్టీ నిధుల నుంచి ప్రీమియం చెల్లిస్తున్నది. దురదృష్టవశాత్తూ ఎవ్వరైనా చనిపోతే.. అతడి కుటుంబానికి రూ.2లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుంటున్నది. కార్యకర్తలకు బాసటగా గులాబీ పార్టీ నిలుస్తుంది అన్నారు ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఆపన్నహస్తం అందించి ఆదుకుంటున్నది. కంటిపాపలా కార్యకర్తలను కాపాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఆదినుంచీ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించి ఆపదలో అండగా నిలుస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పార్టీకి విధేయులుగా ఉండేందుకు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఎంతోమంది పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు. అని అన్నారు దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ , అని అన్నారు అదేవిధంగా అక్కినపల్లి మల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా పోలె రాజు ఇటీవలే గుండె కు సంబంధించిన ఆపరేషన్ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు, అదేవిధంగా నర్సింహాసాగర్ గ్రామానికి చెందిన %ూాజూ% వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ తల్లి గారైన కాడబోయిన ఐలమ్మ మూడు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ చైర్మన్ తోట రమేష్, ఏటూరునాగారం మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య , జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు జగదీష్ , పార్టీ నాయకులు, మాలికంఠ శంకర్, రాజమల్ల సుకుమార్, మాడి శోభన్, చల్లగురుగుల తిరుపతి, %ఖుఎ% మల్లారం గ్రామ కమిటీ అధ్యక్షులు రూప భద్రయ్య,చుంచుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చింత చందర్ రావు , ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి, డైరెక్టర్ మదరి రామన్న, యాలవర్తి శ్రీనివాస్ , యూత్ నాయకులు, మంచాల నాగేందర్,పిల్లమర్రి వేణు, ద్రోనారావు, గొడుగు నరేష్, సోషల్ మీడియా, గుడివాడ శ్రీహరి గందం కిషోర్, నాగ, అనిల్,రమేష్ వి.వేణు యాదవ్ ,తదితరులు పాలుగోన్నారు



## రాజపేట లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి

రాజపేట, సెప్టెంబర్27(వార్త మిర్రర్):స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాదినిబద్దత కలిగిన రాజకీయవేత్త స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి యాదాద్రి భువనగిరి జిల్లారాజపేట పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలోకొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ జయంతి రాష్ట్ర కార్యదర్శి షర్టు తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమిలే మహేందర్ గౌడ్, కొంక బిక్షపతి, రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, కనకయ్య, అశోక్,ఆనందం, చంద్రమ్మ, లక్ష్మి, దోతి శీను, గోలకొండ బిక్షపతి, పిన్నం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 27 :( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109 వ జయంతి వేడుకలను లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిన్న కొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మన నారాయణపురం గ్రామానికి ఎన్నో సేవలు మరియు ముఖ్యంగా నారాయణపురం గ్రామానికి విద్యుత్ వెలుగులను అందించిన శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారు తొలి దిశ మలిదిశ తెలంగాణ పోరాటానికి తొలి ఉద్యమకారుడు అయ్యాడు 1969లో తెలంగాణ ఉద్యమాన్ని వదిలేస్తే ముఖ్యమంత్రి పదవి ఇస్తానన్న కానీ ఓ వద్దన్నటువంటి మహా గొప్ప వ్యక్తి పదవుల కంటే తెలంగాణ రాష్ట్రమే కావాలన్నా ఏకైక నాయకుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు వారి యొక్క సేవలను మరువలేవని ఈ సందర్భంగా గుర్తు చేశారు బాపూజీ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళ పేర్లు సూర్య పెల్లి శివాజీ వంగరి రఘు సురపల్లి వెంకటేశం సంగిశెట్టి తిరుమలేశా మేకని రామకృష్ణ సూరపల్లి జవహర్ పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సూర్య పెల్లి జనార్ధన్ వీడెం వెంకటేశం సంగిశెట్టి లక్ష్మీనారాయణ సోలాపురం వెంకటేశం సూర్య పెల్లి సత్యనారాయణ విడెం సాయి కిషోర్ వీడేం జనార్ధన్ పగిడిమర్రి విష్ణు పగిడిమరి దశరథ గుర్రం సత్యనారాయణ మేకని బిక్షపతి దోర్నాల దాసు గర్దాస్ రాఘవేంద్ర విడం చిన్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## ఎంపీడీవో కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 27:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్,ఎంపీడీవో పద్మావతి,ఎంపీఓ నీరజ,అబ్దుల్ ఖయామ్, అహ్మద్ , మోహన్, షబానా బేగం, అర్చన, రాజు,సుమలత, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



## సర్పంచ్ కుటుంబానికి అండగా నిలబడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### - రూ.80 వేల ఆర్థిక సాయం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 27:( వార్త మిర్రర్)

నారాయణపురం మండలంలోని కడప గండి తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కరంటోతు శంకర్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ.10 వేలు, పాల్వాయి స్రవంతి రూ.10వేలు, గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితా సాగర్ రూ.20 వేలు, వైస్ ఎంపీపీ రాజు నాయక్ రూ.5 వేలు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి రూ.5 వేలు,మాజీ ఎంపీటీసీ బానోతు నరేష్ రూ.5 వేలు, మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్ రూ .6 వేలు,జగ్రామ్ నాయక్రూ.5 వేలు.. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు అందరూ కలిసి రూ.80 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, మాజీ ఎంపీటీసీలు దోటి జంగయ్య, పెంటయ్య, ఈసం యాదయ్య, దశరథ నాయక్, మాజీ సర్పంచులు చిత్రసేనారెడ్డి, దోనూరి శేఖర్ రెడ్డి, జక్కర్తి పాపయ్య, కట్టెల బిక్షపతి, యాదిరెడ్డి, కొండ శీను, సైదులు పాల్గొన్నారు



## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు గుర్తుగా 'తెలంగాణ రత్న' అవార్డుతో ప్రభుత్వం గౌరవించాలి.

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 27.

తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో మూడు తరాల ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్వతంత్ర సమరయోధులు నిస్వార్థ త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు గుర్తుగా ఆయన జయంతోత్సవాలను పురస్కరించుకొని జాతీయ స్థాయిలో ఇచ్చే భారత రత్న అవార్డుల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ రత్న అవార్డు నెలకొల్పి మొదటి అవార్డు బాపూజీ కి ఇచ్చి గౌరవించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం కోరుట్ల లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జరిగిన జయంతోత్సవాల్లో ఆల్ ఇండియా బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్, పద్మశాలి, మున్నూరుకాపు కుల సంఘాల జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, చెదలు సత్తన్నలతో కలిసి పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ తొలి దశ ఉద్యమం లో తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం తృణపాయంగా వదులుకుని మలిదశ ఉద్యమాన్ని తన ఇంట్లోనే పురుడుపోసి వృద్ధాప్యాన్ని జయించి ఉద్యమించిన మహానీయుడు, ప్రజాసంఘాల జేఏసీ అనేక ఉద్యమ కార్యక్రమాల్లో మఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ రత్న ఇవ్వడమే సమచిత స్థానమని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా దనంజయ్, ఇట్యాల రాజేందర్, అశోక్, నవాబ్, గణేష్ , బుచ్చిరెడ్డి,సంజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అస్తిత్వము ,ఆత్మగౌరవం కోసం జీవితకాలం పోరాడిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ

మిర్యాలగూడ, సెప్టెంబర్:-27 (వార్త మిర్రర్) -స్వరాష్ట్రం కోసం పరితపించిన అసలైన తెలంగాణ వాది నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణకు నిత్యస్ఫూర్తి అని అన్నారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు చాలా అవసరం అని అన్నారు.అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా వారికి నివాళులు అరిపించి వారిని స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, కౌన్సిలర్స్ దేశిడి శేకర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాసు, పందిరి రామకృష్ణ , పందిరి అనిత, రవి నాయక్ , బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పోషణ మాస కార్యక్రమం



మిర్యాలగూడ సెప్టెంబర్ 27:- (వార్త మిర్రర్) పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం సెక్టార్ చింతపల్లి అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం పోషకాహార ప్రదర్శన నిర్వహించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.సుశీల మాట్లాడుతూ గర్భిణి బాలింతలు కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవాలి వారి ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని సమతుల ఆహారము తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి 2 మొక్కలు నాటుకోవాలని, పెరటి తోటలు పెంచుకొని నాణ్యమైన ఆకుకూరలు, కూరగాయలు వారి ఇండ్లలో పండించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ లక్ష్మి, సరిత, అంగన్వాడీ టీచర్స్ వజ్రమ్మ, అంజమ్మ, సుజాత, జ్యోతి, ఆశ వర్కర్స్, తల్లులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.

ఊర్కొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం లో ఎల్.శివ శంకర్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఊర్కొండ మండలం యువకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజేపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.మృతుడు శివ శంకర్ ఆత్మకు శాంతి కలగాలని సంతాపం తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ"5000 రూపాయలు మండల బిజేపి నాయకులు మరియు యువసేన సభ్యుల ద్వారా మృతుడి అమ్మ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీను సందీప్ కుమార్,బండి మల్లేష్, రాచకొండ గోపి,వడ్డే జంగయ్య,మాజీ నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు హరీష్ సిద్ధార్థ, మరియు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

**ప్రభుత్వ అధికారుల మీద దాడి చేస్తే ఉపేక్షించేది లేదు - పీడీ యాక్ట్, రౌడీ షీట్ లు నమోదు చేస్తాం.**

**జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపిఎస్.**

ములుగు, సెప్టెంబర్ 27, వార్త మిర్రర్ ,ములుగు జిల్లా తాడ్వాయి మండలం రాత్రి 11:26 గంటలకు %ఖీూ(ఖీశీతీవర్ ూవఎఱశీఅ ూటటఱఎవతీ%) గంగారాం ప్రాంత అధికారి రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు అటవీ భూములను ఆక్రమించే దురుద్దేశంతో జెసిబి ద్వారా రిజర్వ్ ఫారెస్ట్ లోని చెట్లని నరుకుతున్నారనే సమాచారంతో స్థానిక కామారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుమన్, దామరవాయి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎట్టి శ్రీను డ్రైవర్ రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని వారిని వెంబడించగా తాడ్వాయి గ్రామానికి చెందిన సుజిత్ రెడ్డి,గంటా శశిధర్ అలియాస్ చింటూ పాండవుల, సాయి పాండవుల, శ్రీకాంత్ మాదరి అను వ్యక్తులు అటవీ శాఖ అధికారులపై దూషిస్తూ దాడికి దిగి జాకీ రాడ్, కట్టెలతో, రాళ్లతో దాడికి దిగి గాయపరిచారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వెంటనే విచారణ చేపట్టి పై నిందితులను ఈ రోజు సాయంత్రం కటాపూర్ క్రాస్ వద్ద అరెస్టు చేయడమైనది విచారణ అనంతరం కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ తెలియజేయునది ఏమనగావిధులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల మీద దాడి చేసినా.,ప్రభుత్వ అధికారుల విధులను అడ్డగించినా అట్టి వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లో నిందితుల చర్యలను ఉపేక్షిం చేది లేదని వారిపై రౌడీషీట్ పీడీ యాక్ట్ సైతం విధింప చేస్తామని హెచ్చరించారు.

# మున్సిపల్ చైర్మన్ నాలుగేళ్లుగా ఏకపక్ష పరిపాలన కొనసాగిస్తున్నారని కౌన్సిలర్లు ధ్వజ

**మున్సిపల్ కమిషనర్ పై చైర్మన్ భార్గవ్ ఆగ్రహం**

**బైఠాయింపు, బహిష్కరణలు, పరస్పర ఆరోపణలతో సాగిన కౌన్సిల్ సమావేశం**



మిర్యాలగూడ, సెప్టెంబర్ 27:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది కౌన్సిల్ సమావేశం వాకౌట్, బైఠాయింపు సమావేశంలో చైర్మన్ తిరునగరు భార్గవ్ పై కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రశ్నలు సంధించగా తాను మున్సిపల్ చైర్మన్.. తనకు అధికారం ఉందా.. ప్రోటోకాల్ పాటిస్తున్నారా అంటూ మున్సిపల్ కమిషనర్ పై విరుచుకుపడ్డ మున్సిపల్ చైర్మన్ భార్గవ్. శుక్రవారం ఉదయం మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ సభ్యులను పలకరిస్తూ కమిషనర్ ఎండి. యూసుఫ్ ను ప్రశ్నించారు. మున్సిపాలిటీగా చైర్మన్గా తాను పదవిలో ఉన్నాననే అనుమానం తనకే వస్తుందని, ఇక పట్టణ ప్రజలు ఏం ఆలోచిస్తారంటూ నిలదీశారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాలలో కనీసం తన పేరు కూడా ప్రస్తావించకుండా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కనీసం తనకు సమాచారం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలను చేపట్టడాన్ని తప్పుపట్టారు. చైర్మన్ అడిగిన ప్రశ్నలకు కమిషనర్ ఎండి యూసఫ్ సమాధానం ఇస్తూ చైర్మన్ కు, కౌన్సిల్ కు తెలియకుండా ఇకపై ఎలాంటి కార్యక్రమాలను, అభివృద్ధి పనులను నిర్వహించబోమని సభకు హామీ ఇచ్చారు. అనంతరం పారిశుధ్య నిర్వహణ, 2 ప్రధాన మురికి కాల్వలలో పూడికతీతకు సంబంధించి జూలై నెలలో అత్యవసర సమావేశంలో టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని కౌన్సిల్ తీర్మానించిన నేటికి పనులకు



టెండర్లు ఎందుకు పిలవలేదని చైర్మన్ మున్సిపల్ డీఇఇ వెంకన్నని వివరణ కోరగా నిధుల కొరత కారణమని చెప్పడంతో చైర్మన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డుల అభివృద్ధి విషయంలో మున్సిపల్ చైర్మన్ పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తూ ప్లకార్డులు చేతబూని డయాస్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఇదే తరహాలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా త్రాగునీటి సమస్య, అభివృద్ధి పనులను చేపట్టడం లేదని నిరసిస్తూ వారు కూడా ప్లకార్డులను చేతబూని నిరసన వ్యక్తం చేసి వాకౌట్ చేశారు. బిజెపి ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవిశ్యాం మున్సిపల్ అధికారుల పనితీరును నిరసిస్తూ సభ నుండి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్మన్ భార్గవ్ తో సుమారు గంటపాటు వాదించారు. నాలుగేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డులకు చిల్లిగవ్వ అభివృద్ధి పనులకు కేటాయించలేదని, చైర్మన్, మాజి ఎమ్మెల్యే భాస్కర్ రావు కలిసి ఏకపక్షంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లకు లక్షల రూపాయల మేర పనులు మంజూరు చేయ లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లకు అధికారిక కార్యక్రమాల్లో మాట్లాడే అవకాశం ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కౌన్సిలెర్లను కౌన్సిలరుగా గుర్తించారా అని వాగ్వాదానికి దిగారు. అంతా ఏకపక్షంగా సాగించారు. 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన మున్సిపల్ సాధారణ సమావేశం ఎలాంటి తీర్మానాలను ప్రవేశ పెట్టక ముందే ముగిసింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల చరిత్రలో ఏ సమావేశానికి రాని వివిధ శాఖల అధికారులు హాజరు కాగా వారిని అడిగే అవకాశం కౌన్సిలర్లకు దక్క లేదు. విద్యుత్ సమస్యలపై కొంతమంది కౌన్సిలర్లు ఎఇ వెంకటేశ్వర్లును ప్రశ్నించారు. సమావేశంలో టీపిఓ సోమయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఐసీడిఎస్ పిఓ ఆర్.మమత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావాణి , బంగారుగడ్డ యుపిహెచ్సి డాక్టర్ నిపుణ్ పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం కొరకు వినతి పత్రం అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్స్ శుక్రవారం రోజున జాయింట్ కలెక్టర్ రాంబాబు ని, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి ని కలసి అల్లీపూర్ వరి కొనుగోలు కేంద్రం ను అల్లీపూర్ ఎఫ్ పి సి ఎల్ కు కేటాయించవలసిందిగా వినతి పత్రాన్ని అందించడం జరిగింది. జాయింట్ కలెక్టర్ మరియు సివిల్ సప్లై అధికారి ఇరువురు సానుకూలంగా స్పందించి తప్పకుండ మంజూరు చేస్తామని, ఎమ్మెల్సి జీవన్ రెడ్డి కూడా అనుకూలంగా లెటర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో చైర్మన్ అత్తినేని శంకర్, రాజన్న, రాజలింగం, ఎంబారి వెంకటేష్, తిరుమల శంకర్, రాజారెడ్డి, సాయి, బొజ్జ దేవేందర్ రావు, సిఈఓ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## త్రిబుల్ ఆర్ఆర్ లో భూములు ఇళ్ల స్థలాలు ఇండ్లు కోల్పోతున్న బాధితులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలుఆదుకోవాలి

**- సింగిల్ విండో చైర్మన్ చింతల్ దామోదర్ రెడ్డి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 27 త్రిబుల్ ఆర్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెంలోని శుభం ఫంక్షన్ లో జిఎంపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బండారు నరసింహ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ లో భూములు ఇళ్ల స్థలాలు ఇండ్లు కోల్పోతున్న బాధితులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ 28 నుండి 40 కిలోమీటర్లకు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారుపాక రామలింగం, ఢిల్లీ మాధవరెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,ఆకుల ధర్మయ్య, ఉప్మాగుల రమేష్, చిన్న కొండూరు మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం,సందగళ్ళ మల్లేశం, దొబ్బెటి రాములు, శ్రీనివాస్ రెడ్డి, సుర్కంటి రామి రెడ్డి, దొనకొండ శంకర్,నర్సిరెడ్డి, జాల శ్రీశైలం, జంగయ్య, వెంకటేశం, యాదయ్య, శ్రీకాంత్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## మండల విశ్వహిందూ పరిషత్ కమిటీ ఎన్నిక

**- కార్యదర్శి గా పట్నం బాలకృష్ణ, ఉపాధ్యక్షులు గా రాసమల్ల ముత్యాలు**



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 27:( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు ఐతరాజు స్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్ విచ్చేసి మండల కార్యదర్శిగా పట్నం బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా రాసమల్ల ముత్యాలు ను ప్రకటించారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ హిందువుల కోసం హిందూ ఐక్యత కోసం ప్రతినిత్యం పోరాడుతామన్నారు, హిందువుల చైతన్యం కోసం మండల స్థాయి నుండి దేశ స్థాయి వరకు ధర్మం గా పనిచేస్తామని తెలిపారు,మా సహాయ సహకారాలు విశ్వహిందూ పరిషత్ సమస్త కు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ఆర్డీవో కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని స్మరించుకోవడం జరిగింది.తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజి జెడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, సిరందాస్, దేవేందర్ నాయక్,కృష్ణయ్య, కౌన్సిలర్లు జయ ప్రకాష్,చిత్రం ప్రదీప్,పోన్నబోయినా సైదులు,నేతల శ్రీను, కొంద్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పిఏ సిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యువజన విభాగ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ, డీఎస్పీ గిరిబాబు, ఆర్డిఓ శ్రీరాములు పాల్గొన్నారు.

# సైబర్ సత్యాగ్రహకు మద్దతు పలికిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత తవక్కోళ్ కర్మన్

## డిజిటల్ ప్రపంచంలో మహిళల సరైన భాగస్వామ్యంపై కోసం కృషి సాధ్యమని ధీమా



మెక్సికో, సెప్టెంబర్ 27,(వార్త మిర్రర్)

డిజిటల్ రంగంలో శాంతియుత, సురక్షితమైన విధానాలు అవలంభించేందుకు రూపొందించిన సైబర్ సత్యాగ్రహను నోబెల్ శాంతి బహుమతి గ్రహీత తవక్కోళ్ కర్మన్ అభినందించారు. యెమన్‌కు చెందిన సుప్రసిద్ధ హక్కుల ఉద్యమకారిణి అయిన కర్మన్ శాంతి, ప్రజాస్వామ్య విధానాలపై కృషి చేశారు. డిజిటల్ ప్రపంచంలో మహిళల భాగస్వామ్యంలో పలు అంతరాలు ఎదురవుతున్నట్లు అధ్యయనం చేసిన కర్మన్, డిజిటల్ సత్యాగ్రహ ఈ అంశాలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని భరోసా వ్యక్తం చేశారు. ప్రపంచ నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల సమావేశం సందర్భంగా తవక్కోళ్ కర్మన్ మాట్లాడుతూ, %-%డిజిటల్ యుగంలో మహిళలకు భద్రతతో పాటుగా స్వావలంభన కోసం సైతం మనం కృషి చేయాల్సి ఉంది. ఈ కోణంలో సైబర్ సత్యాగ్రహ కేవలం ఎథికల్ ఆన్ లైన్ బిహేవియర్ పెంపొందించడమే కాకుండా సైబర్ రంగంలో హక్కుల సాధన కోణంలో మహిళలను సైతం విజేతలుగా నిలుపుతుంది %-% అని వెల్లడించారు. సైబర్ సత్యాగ్రహకు కర్మన్ మద్దతు ప్రకటించడం పట్ల సైబర్ సత్యాగ్రహ ఆవిష్కర్త సందీప్ మఖ్తల మాట్లాడుతూ, "సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా సైబర్ సత్యాగ్రహ కార్యక్రమాన్ని రూపొందించాము. మహిళలకు సమన్యాయం దక్కేలా చూడాలని కర్మోన్ ప్రతిపాదించడం మా లక్ష్యాలకు అనుగుణంగా ఉందని తెలియజేస్తున్నాం. డిజిటల్ ప్రపంచంలో బాధితులుగా మారుతున్న వారి సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా సైబర్ సత్యాగ్రహాను కర్మన్ నొక్కి చెప్పడం, ఆన్‌లైన్ వేదికగా మహిళల విషయంలో ఎదురవుతున్న సవాళ్లను, వివక్షను తొలగించేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని పేర్కొనడం గర్వకారణంగా ఉంది" అని తెలిపారు. సైబర్ సత్యాగ్రహలో వ్యక్తులు, సంస్థలు,ప్రభుత్వాలు పాలుపంచుకొని శాంతియుతమైన, సమాన అవకాశాలకు వేదికగా నిలిచేందుకు దోహదపడాలని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కర్మన్, మఖ్తల సంయుక్తంగా ఆకాంక్షించారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి చేత ప్రారంభించబడిన సైబర్ సత్యాగ్రహ సైబర్ వయోలెన్స్, తప్పుడు సమాచారం అరికట్టడం, డిజిటల్ రంగంలో దుర్భాషలాడటం వంటివి నిరోధించడం కోసం కృషి చేస్తుంది. దీంతోపాటుగా టెక్నాలజీని సమర్థంగా, బాధ్యతాయుతంగా వినియోగించడం కోసం అన్ని వర్గాలను భాగం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది. సైబర్ పీస్ కాన్ఫరెన్స్ ల నిర్వహణ, డిజిటల్ లిటరసీ ప్రచారాలు, గ్లోబల్ సైబర్ పీస్ ప్రతిజ్ఞల నిర్వహణ వంటివి తీసుకొని ప్రముఖంగా ముందుకు సాగుతోంది.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన విద్యాధికారులు

## వార్త మిర్రర్ కథనానికి స్పందించిన మండల జిల్లా విద్యాధికారులు

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎంఈఓ రఘు





నేరేడు గోమ్ము సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మాకొద్దు మహాప్రభో వార్త మిర్రర్ పత్రిక వచ్చిన కథనానికి  జిల్లా మండల విద్యాధికారులు స్పందిస్తూ నేరడు గోమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించిన మండల ఎంఈఓ రఘు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ప్రిన్సిపల్ బాధ్యతలు చేపట్టిన నేనావత్ లాలు నాయక్ మాకొద్దు పాఠశాలలో ధర్నా చేపట్టిన విద్యార్థులకు పాఠశాలలో సందర్శించిన విద్యాధికారి రఘు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాలలో ప్రభుత్వ బలమైన బదిలీలు సహజమని విద్యార్థులు నూతన ఉపాధ్యాయులను అలవర్చుకోవాలని వారు చెప్పే విద్యార్థులను శ్రద్ధగా విని వారికి సహకరించాలని విద్యార్థులను కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని విద్యార్థులకు అవసరమైన ఉన్నత విద్యను అందించడానికి ఉపాధ్యాయులు తోడ్పడాలని ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సూచించారు. నూతనంగా పాఠశాలకు విచ్చేసిన ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయులను విద్యార్థులు వారిని స్నేహపూర్వకంగా ఆహ్వానించి తమ ఉన్నత విద్యకు ఉపాధ్యాయులు దోహదపడతారని విద్యార్థులకు ఆయన సూచించారు. ఇలాంటి సున్నితమైన అంశాలు పాఠశాలలో మళ్ళీ పునర పునరావృతం కాకుండా ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ను హెచ్చరించారు. అనంతరం నూతనంగా మండలానికి చేసిన నూతన మండల విద్యాధికారి రఘును పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు  పాఠశాల ప్రిన్సిపల్ నేనావత్ లాలు నాయక్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## అర్హులైన పేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు

## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



మందమర్రి సెప్టెంబర్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల మేలు కోసమే పని చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో నిర్వహించిన కార్యక్రమంలో మహాలక్ష్మి పథకంలో అర్హులైన 10,729 మహిళకు గ్యాస్ రాయితీ ధృవపత్రాలను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 1,12 వార్డులలో 14 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందో, చేయ్యోదో అనే అపోహలు ఉండేవని, వాటిని పట్టా పంచలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 60 వేల కోట్ల రాష్ట్ర అప్పులను ఏడు లక్షల కోట్లకు పెంచిందని విమర్శించారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్నప్పుడు క్యాతన పల్లి రైల్వే గేట్ తో ప్రజలు ఇబ్బందులు తొలగించేందుకు ఆర్ఓబి వంతెనను మంజూరు చేయించానని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్ఓబి పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లు సత్వరమే ఆర్ఓబి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలు చేస్తుందని, ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 300 కోట్ల రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీలో లింక్ చేయని వారికి గ్యాస్ రాయితీ ఇవ్వడం లేదని, అందులో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. కేంద్రం పెట్రోలియం శాఖ మంత్రిని ఇటీవల రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి, సమస్యను వివరించామని, త్వరలోనే అందరికీ మహాలక్ష్మి పథకం అందుతుందని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యే గెలిచిన అనంతరం క్యాతన పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 6.80 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపాలిటీలోని వార్డులు అస్తవ్యస్తంగా మారాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ఒక్కొక్కటిగా రోడ్డు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఒక లక్ష రూపాయలను ఐదు దఫాలుగా రుణమాఫీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను ఒకేసారి రుణమాఫీ చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లును కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ సతీష్, ప్రభుత్వ అధికారులు, ప్రజా దేవరకొండ నియోజకవర్గాన్ని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గాన్ని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ

## ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## మండల స్థాయిలో పరిస్థితులను అధికారులు పర్యవేక్షించాలి

## జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి



దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ఇటీవల కురిసినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పరిషత్ సీఈఓ ఎన్.ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు చందంపేట, దేవరకొండ మండలాలలో పర్యటించిన ఆయన స్థానిక ఎంపీడీవోలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భాగంగా మండలంలోని ఎంపీడీవోలతో గ్రామస్థాయి సెక్రెటరీ లతో సమావేశాన్ని నిర్వహించి గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  ఇటీవల వచ్చిన వానలతో ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ప్రజల ఆరోగ్యం విషయం లో రాష్ట్ర ప్రభుత్వం నిత్యం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నది. సీజనల్ వ్యాధులు అనే కాకుండా, ఏడాది పొడవునా ప్రజల ఆరోగ్యం కోసం ఈ ప్రణాళిక అమలవుతున్నది అని ఆయన అన్నారు. పారిశు ధ్య నిర్వహణ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని. గ్రామ పంచాయతీల్లోనూ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు అందుతున్నా యి. ప్రబలకుండా ముందస్తు చర్యలతోపాటు బాధితులకు సత్వ ర వైద్యం అందించేలా ఏర్పాట్లు చేశాం. వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయి అప్రమత్తంగా ఉన్నారు. మండలాలలో ఎప్పటికప్పుడు విద్యా వైద్యం పై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను పరిశీలిస్తున్నామని వారు తెలిపారు. పాఠశాలలో ఆస్పత్రులలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల నిర్దిష్టంగా పనిచేసేలా ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వారు తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పరిశుభ్రత పాటించేలా చూడాలని పిచ్చి మొక్కలు పరిసర ప్రాంతాలలో లేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు పూజించారు. ఈ సమాజంలో వారితోపాటు సూపర్డెంట్ మిస్టర్ జోక్, నోడల్ అధికారి డానియల్, దేవరకొండ ఎంపీడీవో టి. నీలిమ పంచాయతీ కార్యాల తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ పర్యాటక దినోత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన  ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ :

చారిత్రక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ విలువలపై ప్రపంచ వ్యాప్తంగా సమాజంలో అవగాహన కల్పించడానికి జరుపుకుంటున్న 'ప్రపంచ పర్యాటక దినోత్సవానికి పురస్కరించుకొని శుక్రవారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో దేవరకొండ ఖిల్లా (దుర్గం) వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి,దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలకు'ప్రపంచ పర్యాటక దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజి జెడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, సిరందాస్, దేవేందర్ నాయక్,కృష్ణయ్య, కౌన్సిలర్లు జయ ప్రకాష్,చిత్రం ప్రదీప్,పున్నబోయినా సైదులు,నేతల శ్రీను, కొంప్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యువజన విభాగ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ, డీఎస్పీ గిరిబాబు, ఆర్డీవో శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్

దేవరకొండ పట్టణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో 8 9 10 బాలికలకు రక్త పరీక్షలు, శరీరంలో రక్తం  నిలువ శాతం పరీక్షలను నిర్వహించారు. పరీక్షల అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ బాలికలకు శరీరంలో రక్త శాతం తక్కువ ఉన్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు సూచించారు. వారి రోజువారి ఆహారంలో పరిసరాల్లో దొరికే ఆకుకూరలు పండ్లు చిరుధాన్యాలు ప్రతిరోజు తప్పనిసరిగా ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని అదేవిధంగా విద్యార్థులు గ్రామాలలో జరిగే బాల్యవివాహాల పట్ల కలిగే నష్టాలు గురించి ఎసిడిపిఓ అనురాధ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెబక, సూపర్వైజర్ విజయలక్ష్మి హెల్త్ హెచ్ఈఓ గురుస్వామి ఏఎన్ఎం భవాని అంగన్వాడీ టీచర్స్ పద్మావతి ఉషారాణి సాలమ్మ ఆశా వర్కర్లు లక్ష్మీ సుమలత లింగయ్య లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ పోషణ అభియాన్  అంతయ్య పిటి జయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సర్వ సభ్య సమావేశం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపాతిపూర్ లో శుక్రవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్  యందు సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి  ఆధ్వర్యం లో జరిగినది. సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘ పరిధిలో 100% రుణాలు రికవరి చేయాలని, రైతు పంట రుణ మాఫిలో 216 మంది రైతులకు సంబంధించిన 1,55,29,940 రూపాయలు జమ చేయడం జరిగింది. కొందరు రైతులు దీర్ఘ కాలిక రుణాలు చెల్లించక పోవడం తో 100% రికవరికి దూరం అవుతుందని, అందరు రైతులు రుణాల పై వడ్డీ చెల్లించి రినీవల్ చేసుకోగలరని, ఎరువుల కొనుగోళ్లు సంఘ పరిధిలోని గోదాముల్లో కొనుగోలు చేయగలరని, కొత్త పంట రుణాలు అందించాలని సమావేశం లో తీర్మానించారు. సహకార సంఘం వార్షిక నివేదిక 2023-2024 కార్యదర్శి ఎల్లాల చంద్రశేఖర్ సమర్పించారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ నాగుల మల్లయ్య,డైరెక్టర్లు నేతుల లక్ష్మి నారాయణ, కొమ్ము గంగరాజం, కొసరి మహేష్, నిమ్మల భారతి, శేఖర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మార్కండేయ, కార్యదర్శి చంద్రశేఖర్, సహకార సంఘ సిబ్బంది రాజేష్, రంజిత్ మరియు సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యం లో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి  కార్యదర్శి వేణుగోపాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్, తిరుమల శంకర్, కచ్చకాయల రెడ్డి, కందుల రమేష్, జోగినిపెల్లి సత్తయ్య, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ, లావణ్య, అంగన్వాడీ ఉపాధ్యాయులు మ్యాకల దివ్య, ఆయాలు, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోనీ గ్రామ పంచాయతీలో కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతినీ కార్యదర్శి రాజేష్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు.. అలాగే  పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. అనంతరం అందరికీ స్వీట్ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పద్మశాలి సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ నామినేషన్ల స్వీకరణ

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్

దేవరకొండ మండల వీడియో గ్రాఫర్ %డ% ఫోటోగ్రాఫర్స్ఎన్నికల సందర్భంగా శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నామినేషన్ల దరఖాస్తులను స్వీకరించారు. ఎన్నికల ప్రక్రియల భాగంగా జిల్లాస్థాయి ఎన్నికల కమిటీ సభ్యులు దేవరకొండ మండల స్థాయి అధ్యక్షులుగా కానువుల ఆంజనేయులు, కార్యదర్శిగా పులిజాల భాస్కర్, కోశాధికారిగా దాచేపల్లి ఆంజనేయులు నామినేషన్ లు వేయగా. ఎన్నికల్లో భాగంగా మూడు ప్యానల్ గా ఏర్పడి నామినేషన్లను వేశారు. ఈనెల 29 30వ తేదీన అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిర్వహించేందుకు ఎన్నికల సభ్యులు సమయాన్ని కేటాయించారు. అక్టోబర్ ఒకటవ తేదీన దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఎన్నికలు నిర్వహిస్తారని ఎన్నికల కమిటీ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎన్నికల అధికారు లు సమడం జయరాములు, నీల సంజీవ్ కుమార్, మేదరి భాస్కర్, డి. వెంకట్ రెడ్డి,పగిడిమర్రి శివ, రామావత్ రాము, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీత్ కి నివాళులర్పించిను శ్రీనివాస్ యాదవ్

ఆమనగల్ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్

రంగారెడ్డి జిల్లా వీరన్నపల్లి గ్రామానికి చెందిన బెక్కరి గోవర్ధన్ రెడ్డి కుమారుడు సుప్రీత్ రెడ్డి సాయంత్రం బావి సంపులో పడి మృతి చెందాడు విషయం తెలిసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్. శ్రీనివాస్ యాదవ్ సుప్రీత్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నాగమణి లింగం గౌడ్,బోస్ వెంకటయ్య, రఘుపతి రెడ్డి, మండల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

రాయికల్ పట్టణములో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, సంఘ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, సామల్ల సతీష్, కుల బాంధవులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి...మూడు తరాలకు వారధిగా ఉన్న అలు పెరుగని పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని.. బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మామిడాల లక్ష్మీనారాయణ, మ్యాకల కాంతారావు, ఆడేపు రాజీవ్, మ్యాకల రమేష్, కడకుంట్ల జగదీశ్వర్, అనుమల్ల చంద్రతేజ, దాసరి రాజు, మామిడాల కళ్యాణ్ , మచ్చ మహేష్, తుమ్మ రాజేశం, దాసరి గంగాధర్, గాజంగి అశోక్, గోపాల్ జి, జక్కుల చంద్రశేఖర్, మాచర్ల మారుతి, కట్టెకోల రఘు, లక్ష్మీనారాయణ, అష్టమవాడ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చెరువు శిఖం భూములను తనిఖీ చేసిన ప్రభుత్వ అధికారులు

మందమర్రి సెప్టెంబర్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మందమర్రి ఊర చెరువు శిఖం పరిధిలో భూములను ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు శుక్రవారం సమగ్ర సర్వే నిర్వహించారు. ఇటీవల కాలంలో చెరువు భూమి కబ్జాలపై, అక్రమాలపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికతోపాటు పలు పత్రికల్లో సైతం వార్త కథనాలు ప్రచురితం కాగా ఈ నేపథ్యంలో నిర్వహించిన చెరువు శిఖం భూమి సమగ్ర సర్వే పట్టణ వ్యాప్తంగా చర్చనీయమైంది. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ రమ్య మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువు శిఖం పరిధిలో ఉన్న భూములు, ఎఫ్టిఎల్, బఫర్ జోన్ హద్దుల కొలతలపై సర్వే నిర్వహించమని తెలిపారు. ప్రస్తుతం పూర్తి సమగ్ర సర్వే చేపడుతున్నామని, సర్వే పూర్తయిన తర్వాత రెవెన్యూ అధికారులకు అందజేస్తామన్నారు. రెవెన్యూ అధికారి ఆర్ఐ గణపతి రాథోడ్ మాట్లాడుతూ, సర్వే కొనసాగుతుందని, సర్వేలో పూర్తి నిజాలను వెలికి తీసి, జిల్లా పాలన అధికారికి నివేదిక అందజేస్తామన్నారు. శనివారం పూర్తిస్థాయిలో సర్వే ఉంటుందని తెలిపారు.

## మునుగోడు నియోజకవర్గం లో అత్యధిక సభ్యత్వం కలిగిన భారతీయ జనతా పార్టీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 27 భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్, చౌటుప్పల్ రూరల్, నారాయణపూర్ మండలాల సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం లక్కారంలోని బేతి సుభాష్ రెడ్డి ఫామ్ హౌస్ లో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 32 కోట్ల ఓట్లు పొందినదని, కావున ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి అందరిని బిజెపిలో సభ్యులుగా చేర్చాలని, తెలంగాణలో రాజకీయ మైదానం ఖాళీ కనిపిస్తున్నదని,ఈ ప్రభుత్వం సమీక్షలతోనే సరిపుచ్చుతున్నది తప్ప, సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైనదని, ఇప్పటివరకు పూర్తిగా రుణమాఫీ కాలేదని, వరి కోతలు ప్రారంభం కావస్తున్న రైతులకు రైతుబంధు వేయలేదని, తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని, భారతీయ జనతా పార్టీ నీతి నిజాయితీ గల పార్టీ అని, క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉన్న పార్టీ అని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారం చేపడుతుందని, అక్టోబర్ 5 తారీకు వరకు మునుగోడు నియోజకవర్గం అత్యధిక సభ్యత్వం చేసిన నియోజకవర్గం గా ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశంలో బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, తుళ్ళ వీరేందర్ గౌడ్ నల్లగొండ జిల్లా సభ్యత్వ ప్రముఖ్, వివిధ మండలాల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, సుర్వి రాజు గౌడ్, రమణగొని శంకర్, బచ్చనగొని దేవేందర్



యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు, భక్తుల జంగయ్య గౌడ్, సభ్యత్వ ప్రముఖులు ఆల చిరంజీవి, భాస్కర నరసింహ, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాయతి రమేష్ గౌడ్, కైరంకొండ అశోక్, కంది లక్ష్మారెడ్డి, కట్ట కృష్ణ, జగత్, ఆతుకూరి రాములు, ఫకీరు శ్రీనివాసరెడ్డి, ఉప్పు ఆంజనేయులు, కడారి ఐలయ్య, పర్ణ శ్రీనివాసరెడ్డి, కంచర్ల వెంకటరెడ్డి, వంగాల రమాకాంత్, వరగంటి భానుప్రకాష్, బడుగు ధనుంజయ, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, పాలెం అశోక్, కానుగు శేఖర్, కానుగు కొండల్, గుండబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా ఉద్యమానికి మద్దతు పలుకుతూ.. విశాఖ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మీడియా సమావేశం

విశాఖపట్నం వార్త మిర్రర్ లీడర్ రమణ మూర్తి, ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్.విశాఖ స్టీల్ ప్లాంట్ ను క్రమ పద్ధతిలో ప్రైవేటికరణ వైపు కేంద్రం తీసుకొని వెళ్తుంది.కేంద్రంపై ఒత్తిడి తెచ్చి స్టీల్ ప్లాంట్ ను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహిస్తుంది.అక్టోబర్ 2న విశాఖలో భారీ ర్యాలీ నిర్వహించబోతున్నాం..ఉత్తరాంధ్రలో ఉన్న అన్ని ప్రాంతాల ప్రజలు హాజరు కాబోతున్నారు.ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా తరలి రానున్నారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేతీకరనను వెంటనే నిలిపివేయాలి రూ.10 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించాలి.స్టీల్ ప్లాంట్ ను గొంతు నులిమి చంపేయాలని ప్రభుత్వాలు చూస్తున్నాయి. రాజకీయ పార్టీలను ఆహ్వా ణించడం లేదు. ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ఉద్యమంలోకి రావాలి.



## విశాఖకు ఐటి కంపెనీలను తీసుకురావాలి

విశాఖపట్నం వార్త మిర్రర్ మంత్రి నారా లోకేష్ కు బొత్స సురేష్ కుమార్ విజ్ఞప్తి విశాఖను ఐటి హబ్ గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని బిజెపి నాయకులు బొత్స సురేష్ కుమార్ అన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ని బొత్స సురేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో విశాఖలో ఐటి రంగం అభివృద్ధికి తీసుకున్న చర్యలు, చేసిన సమన్వయ చర్యలు, గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టం తదితర అంశాలను సురేష్ కుమార్ లోకేష్ కు వివరించారు. పర్యాటకంగా విశేషమైన గుర్తింపు, అన్ని వసతులు వున్న దృష్ట్యా విశాఖకు ఐటి కంపెనీలను తీసుకువచ్చేందుకు ముమ్మర కృషి చేయాలని కోరారు. విశాఖకు ఐటి కంపెనీలు రావడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.

## చింతపల్లి లో చిన్నారిపై వీధి కుక్కల దాడి



చింతపల్లి సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ::చింతపల్లి మండల కేంద్రంలో వినాయక విగ్రహాలు తయారు చేసే కుటుంబం చింతపల్లి మండల కేంద్రంలో నివాసం ఉంటున్నారు. సునీల్ పావని ల రెండు సంవత్సరాల చిన్న కూతురు ఊర్మిళ ఆరు బయట ఆడుకుంటుండగా ఓ పిచ్చి కుక్క దాడిచేసి గాయపరచగా 18 కుట్లు పడటం జరిగింది.. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నీలో ఫర్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. చింతపల్లిలో కుక్కలు విచ్చలవిడిగా వీధులలో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి గత కొన్ని రోజులుగా పసిపిల్లలను పెద్దలను గాయపరుస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల దాడీల నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నరు.



## స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది నిబద్ధత కలిగిన రాజకీయవేత్త

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి,ఆలే నాగరాజు, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, కామిశెట్టి భాస్కర్, నాయకులు ఉప్మాగుల, రమేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర ఏర్పడాలని నిరంతరం పరితపించిన కొండా లక్ష్మణ్ బాపూజీ కు నివాళులర్పించిన అధికారులు , పార్టీల నేతలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 27:-( వార్త మిర్రర్) ఒక తెలంగాణ వాదిగా నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నివాళులర్పించారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఎఓ శ్రీనివాసశర్మ, మున్సిపల్ లో ఛైర్మన్ తిరునగరి భార్గవ్, కమిషనర్ ఎండి.యూసుఫ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, బి ఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మండల పరిషత్ లో ఎంపీడీఓ శేషగిరిశర్మ లు నివాళులర్పించారు.

## అక్రమ నిర్మాణాలు తొలగింపు



మందమర్రి సెప్టెంబర్ 27:వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కాలువలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలతో భగత్ సింగ్ నగర్ ఇతర ఇళ్లల్లోకి మురికినీరు ప్రవేశించడంతో ప్రజలు అనారోగ్యం పాలు అవుతూ, ఇబ్బందులు పడుతున్నామని వచ్చిన ఫిర్యాదుల మేరకు పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం అక్రమ కట్టడాలను తొలగించారు. రెండు రోజుల క్రితం కట్టడాలు తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది సమాయత్తం కాగా, వ్యాపారస్తులు రెండు రోజులు గడువు కావాలని కోరారు. వారి కోరిక మేరకు రెండు రోజులు గడువు ఇవ్వగా, నేడు కాలువల పై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని ఎం తిరుపతమ్మ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా పట్టణ ఏఎస్ఐ ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్యాంసుందర్, ఇంచార్జ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ఈ వసంత్ లు పాల్గొన్నారు.



## బాధితుని కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ :

చింతపల్లి మండల పరిధిలోని పాలెం తండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ గత సంవత్సరం మరణించడంతో పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబ సభ్యులకు 3 ఎకరాల భూమిని కేటాయిస్తూ పట్టా పత్రాన్ని మరియు వారి కుమారుడికి అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా నియామక పత్రాన్ని అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ జడ్పీటీసీ హరి నాయక్, డీఎస్పీ గిరిబాబు, ఆర్డీవో శ్రీరాములు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డిబాయిలో గౌడ సంఘం భవనకు శంకుస్థాపన

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

చౌటుప్పల్ మండలం గుండ్ల బాయి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిభాయి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో 10 లక్షల హెచ్ఎండిఏ నిధులతో గౌడ సంఘ భవనానికి జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్,గుండ్లబావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేశము, గుండ్లబావి గౌడ సంఘం అధ్యక్షులు బాలాగోని ఆంజనేయులు గౌడ్,నందగిరి పరమేష్, మాధగోని రామస్వామి,పల్లె జంగయ్య, పల్లె శేఖర్, నందగిరి నరసింహ,నందగిరి మల్లయ్య, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...